మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

రాష్ట్రంలో బుల్డోజర్ల పాలన

- మూగజీవాల ప్రాణాలు తీస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్
- ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

మాగనూరు పోలీస్ స్టేషన్లో ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 1 : రాష్ట్రం లో బుల్డోజర్ల ప్రభుత్వం నడు స్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌చారి అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ను కాపాడాలంటూ మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్ర ంలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద మంగ ళవారం నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహ నం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకు లు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూ ములు కాపా డాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరా టాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వర్సిటీలో బుల్డోజర్లు పెట్టి మూగ జీవాల ప్రాణాలు తీస్తోం దని ఆరోపించారు. వారం రోజులుగా వర్సిటీ భూ ములు వేలం వేయొద్దని విద్యార్థులు ఉద్యమాలు, ఆందో ళలు చేస్తుంటే అక్రమంగా లాఠీచార్జీలు, అరెస్టులు చేయిస్తోందన్నారు. కార్పొరేట్ పైవేట్ వ్యక్తులకు విశ్వవిద్యాలయ భూములు కట్ట బెట్టేం దుకు కాంగ్రెస్ చూస్తోందన్నారు. ఇప్ప టికైనా ము ఖ్యమంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పి తా ము భూముల జోలికి వెళ్లమని బహిరంగంగా ప్ర క టించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యా ప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఊపందుకుం టాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ నాయకులు ఈశ్వర్, సాయి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

మహ్మదాబాద్, ఏప్రిల్ 1 : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యు డు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జూలపల్లిలో ఆయన ఇంటి వద్ద పోలీసులు ముం దస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అమ్మితే భవి ష్యత్తు తరాలకు ఎమి మిగులు తుందన్నారు. హెచ్ సీయూ 400ఎకరాల భూమి అమ్మకంపై ప్రభు త్వం పునరాలోచించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి భవి ష్యత్తును అందకారంలో తోసేస్తుందని పేర్కొన్నారు.

యూనివర్సిటీ భూములు అమ్మవద్దు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 1 : హైదరాబా ద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మవ ద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. మంగ ళవారం పట్ట ణంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల తో వారు మాట్లాడారు. ప్రభుత్వ భూములు, సం పదను కార్పొరేట్ బడా కంపెనీలకు అప్పజెప్పే వి ధానాన్ని మానుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేష న్‌కు తరలించడం సరికాదన్నారు. ఇప్ప టికైనా ప్ర భుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూ ములను యూనివర్సిటీలకు ఇవ్వాలన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మాగనూరు, ఏప్రిల్ 1 : హైదరాబాద్ సెంట్ర ల్ యూనివర్సిటీ భూములను అమ్మవద్దని సీపీ ఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, డీవైఎఫ్ఐ జి ల్లా అధ్య క్షుడు నర్సిం హులు, ఎస్ఎఫ్ఐ నాయకు డు నయీం, సురేశ్ డిమాండ్ చేశారు. మంగ ళవా రం ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరె స్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమా లను ఆప లేని ప్రభుత్వ భూములు, సంపదను కార్పొరేట్, బడా కంపెనీలకు అప్పజె ప్పే విధా నాన్ని మాను కోవాలని డిమాండ్ చేశారు. ఇప్ప టి కైనా ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి ఇవ్వాలన్నారు.

అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

నారాయణపేట, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ వి ద్యార్థి నవీన్ తోపాటు మరో విద్యార్థిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి అన్నారు. హెచ్‌సీయూ సెంట్రల్ యూనివర్సిటీలో యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల ను వేలం వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మం గ ళవారం ఆందో ళల కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరహరిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీలో పోలీసు బల గాలను దింపి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

బాలానగర్/రా జా పూర్, ఏప్రిల్ 1 : ప్ర జాపంపిణీ వ్యవస్థ ద్వా రా ప్రభుత్వం చేప ట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాల ని ఎమ్మెల్యే అనిరు ద్ధి డ్డి అన్నారు. మంగళ వారం రాజాపూర్ మండలం రాయపల్లి చౌక ధా దుకాణంలో ఆయన లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ముది డ్డిపల్లి నుంచి రాయపల్లి వరకు రహదారిని నిర్మిస్తామని, అలాగే రా యపల్లి నుంచి పోలెపల్లి వరకు రహదారిని బీటీగా మారుస్తామన్నారు. అదే వి ధంగా బాలానగర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సన్న బి య్యం పథకాన్ని ప్రారంభించారు. బాలానగర్‌లో మార్కెట్ కమిటీ చైర్‌పర్స న్ అశ్వి నీరెడ్డి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఆర్ఐ యాదయ్య, కృష్ణయ్య, శ్రీనునాయక్, శ్యాంసుందర్ డ్డి, విక్రమ్‌రెడ్డి, వెంకటేశ్వర్ డ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పేదల కండుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

నారాయణపేట రూ రల్/టౌన్/మరికల్/ ధన్వాడ, ఏప్రిల్ 1 : నారాయణపేట, మరి కల్, ధన్వాడ మండ లాల్లోని ఆయా గ్రా మాల్లో పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా డ్డి మంగ శవారం సన్నబియ్యం పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. అదే వి ధంగా మరికల్‌లో మజీద్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ముస్లింలు ఎమ్మె ల్యేకు విన తిపత్రం అంద జే శారు. ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎ మ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

సన్నబియాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, ఏప్రిల్ 1 : మక్తల్ మున్సిపాలి టీ లోని 6వ నెంబర్ రేష న్ దుకాణంలో ఎమ్మె ల్యే వాకిటి శ్రీహరి పే దలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రేషన్‌కార్డుదారుడు సన్నబియ్యాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

తాటికొండలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్/మూ సా పేట(అడ్డాకుల), ఏప్రిల్ 1 : పేదల సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయ మని ఎమ్మెల్యే మధు సూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మె ల్యే ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా ప్రా రం భించిన సన్నబి య్యం కార్యక్రమాన్ని మండల కేంద్రం తాటి కొండలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తాటికొండ గ్రామాల్లో ప్రారంభించారు. అదేవిధంగా తాటికొండ గ్రా మంలో తాగునీటి ఇబ్బంది ఉందని గ్రామస్తులు కోరడంతో ఎమ్మెల్యే స్పం దించి మూడు రోజుల్లో సమస్యను పరిస్కరించేలా చర్యలు తీసుకుం టా మని హామీ ఇచ్చారు. అదేవి ధంగా మూసాపేట మండలం వేములలోని రేషన్ దు కాణంలో రేషన్‌కార్డుదారులకు ఎమ్మెల్యే మధుసూన డ్డి సన్నబియ్యం పం పిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జయలక్ష్మి, ఆర్ఐలు వెంకటేశ్, బాలసుబ్రమణ్యం, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

తండ్రులు ఆర్టీసీ ఉద్యోగులు బిడ్డలు కాబోయే కలెక్టర్లు

- గ్రూప్స్‌లో ఒకరికి 118వ ర్యాంకు, మరొకరికి 126వ ర్యాంకు

వీణ

ఫహీ మీనా ఫయాజ్

విస్లావత్ అరుణ్‌కుమార్

నారాయణపేట, ఏప్రిల్ 1 : నారాయణ పేట ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న ఇద్దరు ఉ ద్యో గు కూతుర్లు మొన్న వెలువడిన గ్రూ ప్స్‌లో రాష్ట్ర స్థాయిలో ఒకరికి 118వ ర్యాంకు రాగా, మరొకరికీ 126వ ర్యాంకు వచ్చింది. కండక్టర్, డిప్యూటీ ట్రాఫిక్ సూప రింటెం డెంట్ కూతుర్లు కలెక్టర్లు కాబోతు న్నారు.

రాష్ట్రస్థాయిలో వీణ 118వ ర్యాంకు

జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్, వసుంధరల కుమార్తె వీణ సోమ వారం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 484.5 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 11 8వ ర్యాంకు, ఎస్టీ కేట గిరీలో మల్టీ జోన్-2లో మూడో ర్యాంకు సాధించింది. జూని యర్ లెక్చరర్‌గా విధులు నిర్వ హిస్తున్న వీణ ఎలా గ్రూప్స్‌లో ర్యాంకు సాధిం చాలనే పట్టుదలతో వచ్చింది. 2024లో మొదటగా గురుకుల కళాశాల డిగ్రీ లెక్చర ర్‌గా ఎంపికైంది. ఆ తరువాత 2025లో టీజీ పీఎస్సీ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్‌లోని గోల్కొండ బీజేఆర్ మహిళా కళాశాలలో విధులు నిర్వ ర్తిస్తున్నారు. గ్రూపులో అత్యుత్తమ ర్యాంకు సాధించిన వీణను ఆమె తల్లిదండ్రులను పలువురు అభినందించారు.

ఫహీమీనా ఫియాజ్‌కు 126వ

నారాయణ పేట డిపోలో డిప్యూటీ ట్రాఫి క్ సూపరిం టెండెంట్‌గా పనిచేస్తున్న వహీద్ కుమార్తె ఫహీమీనా ఫియాజ్ రాష్ట్ర స్థాయి లో 126ర్యాంకు సాధించారు. వనపర్తికి చెందిన వహీద్ మహబూబ్ నగర్‌లో ఉం టూ నారాయణపేట ఆర్టీసీ డిపోలో విధు లు నిర్వ హిస్తున్నాడు. రాష్ట్ర స్థాయిలో 126వ ర్యాంకు సాధించిన ఫహీ మీనా ఫ యాజ్ సోదరుడు నవీద్ నారాయణపేట జిల్లా కృష్ణ మండల ఎస్సైగా విధులు నిర్వ హిస్తున్నారు. ఈ సందర్భంగా డిపో మేనే జర్ లావణ్య, డిపో ఉద్యోగులు వారికి అభి నందనలు తెలిపారు.

అరుణ్‌కుమార్‌కు 135వ ర్యాంకు

నవా బ్‌పేట, ఏప్రిల్ 1 : మండలంలోని కొల్లూరు గ్రామ పంచాయతీ మదిర తండా నిపల్లితండాకు చెందిన గిరిజన యువకుడు విస్లావత్ అరుణ్‌కుమార్ గ్రూప్-1 అధికా రి పోస్టుకు ఎంపికయ్యాడు. తెలంగాణ ప్ర భుత్వం ఇటీవల ప్రకటించిన టీజీ పీఎస్సీ(గూప్ 1) పరీక్షా ఫలితాల్లో తన ప్రతి భను కన బ్చి 482 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 135వ ర్యాంకు సాధించారు. స త్రోనిపల్లితండాకు చెందిన బీఆర్ఎస్ నా యకుడు విస్లావత్ చందర్‌నాయక్, తారా బాయి కుమారుడే అరుణ్‌కుమార్. అరు ణ్ కుమార్ విద్యాభ్యాసం బాల్యం నుంచి కళా శాల వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే కొన సా గిం ది. 1వ నుంచి 10వ తరగతి వరకు కొల్లూరులోని ప్రభుత్వ బడిలో చదువుకు న్నాడు. వనపర్తిలో ఇంట ర్మీడియట్, హైద రాబాద్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మొ దటి ప్రయత్నంలోనే టీజీ పీఎస్సీ పరీక్షలో మంచి మార్కులు సాధించి.. గ్రూప్1 అధి కారి పోస్టుకు ఎంపికయ్యాడు. ఈ సంద ర్భంగా అరు ణ్‌కుమార్‌ను నమ స్తేతెలంగాణ పలకరించగా తాను గ్రూప్ 1 ఉద్యోగానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. తన విద్యాభ్యాసమంతా ప్రభుత్వ బడుల్లో నే కొనసా గిందని, గ్రూప్1లో డీఎస్పీగా చే రి నిరుపేదలకు సేవచేస్తానని వివరించారు.

తల్లి మందలించిందని
తనయుడు ఆత్మహత్య

బాలానగర్, ఏప్రిల్ 1 : తల్లి మందలించిందని ఓ తనయుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాలానగర్ ఎస్సై లెనిన్ కథనం ప్ర కారం ఫరూ క్‌నగర్ మండలం చింతగూడెం గ్రామానికి చెందిన వడ్డె రఘువర్ధన్(19) మార్చి 29న బాలానగర్ రైల్వేస్టే ష న్ సమీపంలో పురు గు మందు తాగి ఆత్మహ త్య చేసుకున్నాడు. గ్రామ సమీపంలోని జింపెక్స్ పరిశ్ర మలో పనిచేస్తున్న రఘువర్ధన్ ఇటీవల గ్రామంలోని ఓ మహిళతో తిరు గుతుండడం గమనించిన తల్లి యాద మ్మ మార్చి 27న ఇది సరైన పద్ధతి కాదని, మహిళతో తిరగడం మానేయమని మందలించింది. దీంతో తల్లిపై అలి గి రఘువర్ధన్ బాలానగర్ నుంచి చింతగూడెం వె ళ్లే దారిలో పురు గు మందు తాగి అస్వస్థతకు గురై తన మేనమామ వెంకటేశ్‌కు ఫోన్‌చేసి పురుగుల మందు తా గిన విషయం చెప్పాడు. శంషాబాద్‌లోని దవాఖాన తర లించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందా డు. మంగ ళవారం మృతుని తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొన్ని

బాలానగర్, ఏప్రిల్ 1 : బాలానగర్ మండలం పెద్దా యపల్లి శివారులోని జాతీయ రహదారిపై మంగ ళవా రం గుర్తు తెలియని వాహనం ఢీకొన్ని ప్రమాదంలో బీ హార్‌కు చెందిన ఓ కార్మికుడు మృతిచెందినట్లు ఎస్సై లె నిన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బీహార్ రాష్ట్రా నికి చెందిన బినోద్ (32) పెద్దాయపల్లి సమీపంలోని ఎవలాన్ పరిశ్రమలో హెల్పర్‌గా పనిచేస్తూ పక్కనే ఉన్న రూప్‌సింగ్‌తండాలో నివాసం ఉంటున్నాడు. మంగళ వారం తెల్లవారు జామున పరిశ్రమలో పని ముగిం చు కొని తండాకు వెళ్లేందుకు రహదారి పక్కన నడుచుకుం టూ వెళ్తుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలి యని వాహనం ఢీకొ ట్టిపిది. ఈ ప్రమాదంలో తీవ్ర గా యా లై ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృతు డు మిత్రుడు సలీం ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 1 : పేట మండల పరి ధిలోని జిలాల్ పుల్ గ్రామ బస్టాండ్ వద్ద కర్నాటక కు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్, పేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వ హించి పట్టు కొన్నారు. జిలాల్ పుల్ గ్రామానికి చెందిన హన్మంతు చుట్టు పక్కల వివిధ గ్రామాల నుంచి సేకరిం చిన బియ్యం అక్రమంగా కర్నాటకకు తరలిస్తుంటే పోలీ సులు దాడులు నిర్వహించి పట్టు కొన్నారు. డీటీ కాళప్ప పంచనామా అనంతరం హన్మంతుపై కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంక ట్ేశ్వర్లు తెలిపారు. పే ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా బి య్యం తరలిస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకొం టామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

జడ్చర్ల(రా జాపూల్), ఏప్రిల్ 1: జడ్చర్ల నియోజకవ ర్గంలోని రాజా పుల్ మండలం కుత్బేపల్లి గ్రామ పంచా య తీలోని బొడ గట్టుతం డకు చెందిన నేనావత్ టాక్యా నాయక్(69)అనా రోగ్యంతో మంగళవారం మృతిచెం దారు. తండావాసుల ద్వారా టాక్యానాయక్ మృతిచెం దిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ అభిమన్యురెడ్డి మృతుడి కుటుంబాని కి రూ.5వేల ఆర్థికసా యాన్ని ప్రక టించి ఆర్థిక సాయా న్ని తండావాసుల ద్వారా అంద జే శారు. ఆర్థికసాయం అంద జేసిన వారిలో మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, లక్ష్మణ్, దూల్య, ప్రవీణ్, వినోద్, నాయకులు ఉన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలో హమలీ కార్మికుడిగా పనిచేస్తున్న ఆంజనేయులు అక స్మికంగా మంగళవారం మృతిచెందాడు. ఆయన అంత్యక్రియాల కోసం హమాలీ సంఘం తర ఫు ఏఐటీ యుసీ నాయ కుడు వెంకటేశ్ రూ.6,500లు మృతుడి కుటుంబానికి అంద జే శారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో భా ను, కథలప్ప, బాలస్వామి, గోపి, కుర్మయ్య ఉన్నారు.

14కు గడువు పొడిగింపు

మిడ్జిల్, ఏప్రిల్1 : రాజీవ్ యువ వికాసం పథకం ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించి నట్లు ఎంపీడీవో గీతాంజలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డు లే వారు కూడా ఆదాయం సర్టి ఫికెట్‌తో దర ఖాస్తు చేసు కోవచ్చని సూచించారు. మీసే వలో దరఖాస్తు చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఫారంలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభకాంక్షలు

ముస్లింలతో మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 1 : రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మె ల్యే ఆల వెంక ట్ేశ్వర్ డ్డి మంగళవారం ముస్లింలకు పండుగ శుభాకాం క్షలు తెలి పారు. పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నా యకుడు సాదిక్ ఇంట్లో పలు ధు మైనా టీ నాయకులను కలిసి రంజాన్ పర్వదిన శుభకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పం చులు నారాయణగౌడ్, సత్యనారాయణ, నాయకులు ముర ళీధర్‌గౌడ్, అశో క్‌గౌడ్, శ్రీకాం త్‌రెడ్డి, మల్లేశ్, సుదర్శన్ డ్డి, సత్యయ్యగౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌కు దూరంగా ఉండాలి

- ఎస్పీ జానకి

మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మహబూ బ్‌నగర్, ఏప్రి ల్ 1 : యువత, విద్యార్థులు ఆక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ప్లాట్‌ఫార్మ్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని మ హబూ బ్‌నగర్ ఎస్పీ జానకి సూ చించారు. మం గళవారం ఎస్పీ మాట్లాడుతూ తక్కువ సమయం లో పెద్ద మొత్తం సంపాదించాలని యువత ఈ ఆక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌కు బానిసలుగా మారి, ఆర్థికంగా నష్ట పోవడం తోపాటు, చివరకు ప్రాణాలు కోల్పు తున్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ ప్లేకా ర్డ్స్, ఇతర గేమింగ్ యాప్స్‌పై తెలంగాణ పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, ఆధునిక సాంకేతిక సాయం తో ఇటు వంటి ఆక్రమ కార్యకలాపా ల ను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బెట్టింగ్ నిర్వహించే వారి కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీసు శాఖ కఠిన నిఘా పెట్టిందని తెలిపారు. తల్లి దండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఆప్ర మత్తంగా ఉండి, ఏవైనా బెట్టింగ్ కార్యకలాపాల గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం అందిం చాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతా మని ఎస్పీ తెలిపారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా రూప ఎంపిక

రూప

మక్తల్, ఏప్రిల్ 1 : జాతీయస్థాయి ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడి రూప ఎంపికైనట్లు పాఠశాల జీహెచ్ఎం వెంకటయ్య గౌడ్ తెలి పారు. మంగ ళవారం అయన విలేకరు లతో మాట్లాడుతూ ఖోఖో ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు ఒడిస్సా రాష్ట్రం పూరిలో జరుగు జాతీయ స్థాయి సీనియర్ మహిళ, పురు ష ఖో ఖో చాం పియన్ షిప్ పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా ఎన్నిక కావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. అదేవిధంగా కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యనభ్య సిస్తున్న శశిరేఖ జాతీ యస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల జీహెచ్ఎం వెంకట య్యగౌడ్ మంగళవారం ప్రకటన లో పేర్కొన్నారు. వరంగల్ జిల్లా గీసికొండలో గత జనవరిలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ ఖోఖో పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి తమ పాఠశాల విద్యార్థిని శశిరేఖ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు ఎంపిక కావడం జరి గిందన్నారు. ఏప్రిల్ 2 నుంచి 5వ తేదీ వరకు ఒడి స్సా రాష్ట్రం పూరిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆడుతుందని ఆయన పేర్కొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్లకార్డుతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు

మహబూబ్‌నగర్ అ ర్బన్, ఏప్రిల్ 1 : ఊ ర్కొండపేట మహి ళపై లైంగికదాడి చేసిన దో షులను కఠినంగా శిక్షిం చాలని సీఐటీయూ, ప్ర జా సంఘాల నాయకు లు మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు గోపాల్, కురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యం వ ల్లే ఊర్కొండపేట ఆభయాంజనేయ స్వామి ఆల య అవరణలో మహిళపై అత్యాచార ఘటన జరి గిందని ఆరోపించారు. దోషులకు కఠినంగా శిక్షప డేలా సీఎం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా నాయకురాలు పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, జరిగిన అన్యా యాన్ని చూస్తుంటే సభ్య సమాజం తలదించుకు నేలా ఉందని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాల్, మోహన్, వర్దలన్న, లక్ష్మయ్య, సయ్య ద్ గౌస్, కమరలీ, అనంద్, భరత్, జ్యోతి తదిత రులు పాల్గొన్నారు.

రేపు ఎంవీఎస్ కళాశాలలో జాతీయ సదస్సు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 1 : మహ బూ బ్‌నగర్ క్రిష్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో తె లంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఈనె ల 3వ తేదీన జాతీయ సదస్సు నిర్వ హిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మంగళ వారం ప్రకటనలో తెలిపారు. ఆర్థిక అ భివృద్ధిలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల పాత్ర, అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై గురు వారం నిర్వ హించే ఈ సదస్సుకు ముఖ్య అ తి థు లుగా పీయూ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్ తదితరు లు హాజరు కానున్నారని సెమినార్ కన్వీనర్ మం జుల పేర్కొన్నారు. ఈ సెమినార్‌లో పరి శోధనా పత్రాలు సమర్పించ డానికి 121 మంది ఆయా ఇతర రాష్ట్రాల నుంచి రానున్నారని తెలిపారు.

లేబర్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 1 : ఆర్టీసీ డిపో లో పని చేస్తున్న మహిళా స్వీపర్ కార్మికుల కు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దో పిడీకి గురిచేస్తున్న ఆర్టీసీ లేబర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసు కోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం అన్నారు. మంగ ళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ లావ ణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకొని తక్కు వ వేతనం చెల్లిస్తున్నాడన్నారు. కార్మికుల ఖాతాల్లో పీఎఫ్ జమచేస్తున్నట్లు తెలియజే యడం లేదన్నారు. టెండర్‌లో చూయించి న వేతనం కాకుండా రూ.6500 చెల్లిస్తు న్నాడని తెలిపారు. కార్యక్రమంలో కార్మికు లు వెంకటమ్మ, సుశీలమ్మ, కిష్టమ్మ, గోవిం దమ్మ, కాశమ్మ, భాగ్యమ్మ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా